# మనిషివి



"శ్రీదేయ వ్యవహారం" — అన్నాడు సూర్యం ఓ పెద్ద ఉపన్యాసం మొదలుపెట్టే ధోరణిలో.

"ఏదీ?" అడిగాడు చంద్రం నవ్వుతూ.

"ఇక్కడున్నవి పది కొంపలు. ఆ పది కొంపల్లో మొత్తం ముప్ఫయి మంది జనాభా. ఓ ఏ. ఇ. ( అసిస్టెంట్ ఇంజనీరు ) ముగ్గురో, నలుగురో సూపర్వయిజర్లు, కొంతమంది ఓవర్సీర్లు, ఓ క్లార్కు. అమూలాగా మిలటరీ పెట్టెల్లా ఉన్నాయే అవి సర్వెంట్సు క్వార్టర్సు. అందులో సర్వెంట్సు అంటే సేవకులు అంటే మా మా ప్యూనులు నివసించెదరు. నాకు ఈ కొంప ఇచ్చారు. నేను వచ్చి ఇంకా గట్టిగా నెలకాలేదు. నన్ను జె. ఇ. ( అంటే జూనియరు ఇంజినీయరు ) అంటారు. ఇది మా కాంపు. దీనికి మూడు మైళ్ల దూరంలో పొంగోడు గ్రామం. డజనుమైళ్లదూరంలో హుజూరు నగరు, మైలున్నర దూరంలో అవ్వపేట, దానికో మైలు ఎడంగా గరిడేపల్లి ఉన్నాయి. ఇక్కడికి రెండు ఫర్లాంగుల డిఫికల్టు డిస్టెన్సు, అంటే కష్టమైన నడకలో మరణం దొరకును. అంటే మేం తప్ప ఉన్న లెఫ్ట కెనాలు తాలూకు రెగ్యులేటరు నివసించును. అందులోకి బాగా నీరు వచ్చాక ఇక్కడున్న మనుషులు తోచకపోతే సరదాగా చావచ్చును, అందులో పడి ఓసారి!" అని గట్టిగా నవ్వి, అంతలోకే గంభీరమై పోయి, "అదిరా. ఇదో అడవిలా ఉంది. మనం అలవాటుపడ్డ నాగరికతకు చాలా దూరం. ప్రస్తుతంలో పని కూడా లేదు. ఏది కావాలన్నా కొన్నిమైళ్ల దూరంలోకాని దొరకదు. రాత్రిపూట పాములు, తేళ్లు తిరుగుతూంటాయి. ఈ మనుష్యులంటావా, చీకటిపడితే

ఇంటి కుమ్మంలో కూడా కనిపించరు. నువ్వొచ్చేస్తున్నా వాళ్ళకి తెలియదు మర్నాడు ప్రొద్దున్నదాకా. కష్టపడి ఇంజనీరింగ్ చదివామా, ఉద్యోగాలేం దొరక్క, ఏదో ట్రేనింగిచ్చి, రెండొందలేభై రూపాయ లిస్తారు కదా అని ఇందులోకి వస్తే ఈ గుట్టలమీదే పడేశారు. పోనీ ఏనన్నా లేదు చేద్దామంటే. తోచక ఛస్తున్నా ననుకో" అని వాపోయాడు.

"మరో విషయంరో! మా డిపార్టుమెంటు పేరు పి. డబ్ల్యు. డి. అంటే పబ్లిక్ వేస్ట్ డిపార్టుమెంటు అంటారు కొందరు, ప్రజాధన హరిహరీ శాఖ అన్న మాట. ఓవర్సీర్లు మొదలుకుని పైవాళ్ల దాకా డబ్బెలా తినేస్తారో చూస్తున్నాను ఈ నెల్లాళ్ళనుంచీ. నలుగురు కూలాళ్లు పనిచేస్తే పదిమంది వేస్తారు మస్టర్ రోల్లో. రెండురోజులు పనిచేస్తే ఆరు రోజులు రాస్తారు. పాతిక రూపాయలు ఖర్చైతే డబ్భై రూపాయలు చూపిస్తారు. ఈ దేశానికి మోక్షం లేదనుకో ఇక" అని బరువు తీర్చుకున్న వాడిలా నిశ్శబ్దంలోకి జారిపోయాడు సూర్యం.

సూర్యం, అంటే చంద్రం స్నేహితుడు సూర్యం, బి. ఇ. ప్యాసై ఉద్యోగం దొరక్క ప్రాక్టికల్ ట్రైనీగా ఓ సంవత్సరంపాటు ఉండడానికి, నాగార్జునసాగర్ కాలవలమీద పనిచెయ్యడానికి పొంగోడు వెళ్లాడు ఓ నెల్లై. స్నేహితుణ్ణి చూసిపోవడానికి వచ్చాడు చంద్రం.

"అబ్బయ్యా! పట్నంనుంచి మావాడు వస్తాడని చెప్పాను కదా. వచ్చాడు చూడు" అన్నాడు సూర్యం నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ. అబ్బయ్య అనే మనిషి వచ్చాడు. మనిషిని చూడగానే చంద్రం కొంచెం ఇబ్బంది పడ్డాడు. ఆ మనిషిలో ఎక్కడో తన పోలికలే ఉన్నట్లనిపించింది.

చంద్రంకంటె కొంచెం పొట్టిగా ఉన్నాడు, రంగు నలుపు. దట్టంగా ఉన్న గడ్డం, తలమీద విరిచి వెనక్కి దువ్విన జుట్టు బాగా పొడుగ్గా పెరిగి గింగిర్లు తిరిగి చెవులమీద మంచి చెంపలమీదా, మెడమీదా పడుతూంది. నల్లటి పెదాల వెనక కొట్టొచ్చినట్లు కనిపించే తెల్లటి పళ్లు. ఏమీ ప్రత్యేకతలేనిముక్కు. చివికిపోయిన పీరు కావి రంగు పంచెతో మోకాళ్లకి కొంచెం కిందగా గోచీకట్టు కట్టాడు. పంచెకన్నా కొంచెం తెల్లగా ఉన్న చొక్కా తొడుక్కున్నాడు.


లోపలినించి బయటికి వచ్చిన అబ్బయ్య వినయంగా వచ్చి చేతులు జోడించాడు చంద్రంవైపు చూసి. పట్నంలో తన ఇంట్లో తనని చూడగానే వినయంగా తోకాడిస్తూ విశ్వాసంగా వచ్చి నుంచునే కుక్క జ్ఞాపకం వచ్చింది చంద్రానికి. చంద్రం ఇబ్బందిగా అందుకున్నాడు ఆ నమస్కారం.

"నువ్వెళ్ళు నీపని చూసుకోరా" అని లోపలికి పంపించాడు చంద్రం వాణ్ణి.

"ఒరే నువ్వు స్నానంచేసి బట్టలుమార్చుకో. తరవాత భోజనం చేయుచ్చు. ఈ లోపల నేను అలా ఆఫీసు భవనం వైపు వెళ్లి వస్తాను. పని ఉన్నా లేకపోయినా ఆఫీసులోనే ఉండడం ఈ ఉద్యోగధర్మం" అని చెప్పి బయటికి వెళ్లాడు సూర్యం.

"నల్లనీళ్లు పలండి. టబ్‌మీద మసిలించి ఇస్తాను. బకెట్ కూడా దొరుకుద్ది మా ఇంట్ల" అన్నాడు అబ్బయ్య.

# గాంధీజీ సూక్తులు



## నాకు చూపే గౌరవం

"నా కార్యక్రమాల్ని తమ జీవితాల్లోనే అమలు పరచటమే నా మిత్రులు నాకు అందించగల ఉత్తమ గౌరవం."

✱ ఇది గాంధీజీ శతజయంతి సంవత్సరం ✱

"అక్కర్లేదయ్యా. చన్నీళ్ళు పోసుకుంటాను" అన్నాడు చంద్రం.

"నువ్వేం నీళ్ళు పోసుకుంటావ్ అబ్బయ్యా?" అని అడిగాడు ఓ క్షణం ఆగి.

"నల్ల కింద కూసుంటానండి."

"నీకు చలెయ్యదా మరి?"

"నాకు చలేంటండి?" అని నవ్వేశాడు అబ్బయ్య.

స్నానంచేసి వచ్చి, చలవచేసిన లుంగీపంచ, చొక్కా వేసుకుని మడత మంచం మీద బొంపట్టు వేసి కూర్చుని "వార్ అండ్ పీస్" నవల చదువుతున్నాడు చంద్రం. వంటింటి గుమ్మందగ్గిర చప్పుడైతే తల ఎత్తి చూశాడు. అబ్బయ్య నమ్రతగా నిలబడ్డాడు. అతని పక్కన ఓ నల్లటి కుక్క తోకాడిస్తూ నుంచుంది.

"ఏమిటబ్బయ్యా?"

"అయ్యా! మాంసం తినకుండొచ్చు మీరు"

"తినమయ్యా. మేం మాంసం తినం" నవ్వుతూ అన్నాడు చంద్రం.

"అయ్య తెల్దండి. నాకు తెలీకడిగానండి."

"ఫరవాలెదులే. మేం బాపనోళ్లంకదా. మేం తినం. అంటే మా కలవాటు లేదని, అంతే."

"ఔనండి. తెలీకడిగానండి" అబ్బయ్య కళ్లలో ఏదో తొందరపడి అనకూడని మాట అన్నవాడి భావం కనిపించింది చంద్రానికి.

"బేమ్మల్లో కూడా కొందరే నీతిగా ఉంటన్నారండి. మా ఊల్లో ఓ బాపనాయన మా ఇంటికాడికొచ్చి అప్పుడప్పుడు తినేసి పోతాంటడండి" అన్నాడు కాసేపాగి అబ్బయ్య.

చంద్రం ఏం మాట్లాడలేదు. అవునన్నట్లు నవ్వాడు.

అబ్బయ్య అక్కడే నిల్చున్నాడు, ఏదో అడగడానికి సందేహిస్తున్నట్లు, కాసేపాగి:

"రాత్రి మాతమ్మి అడిగిండండి. జేయిసాట్ తమ్ముడుగారొచ్చిరని సెప్పారండి. పట్నంలో ఉన్నా రంట, ఏదో బేంకిలో పనిసేస్తున్నారంట, ఏడొంద లొస్తాయని, పెద్ద ఆఫీసరు గారంట అని చెప్పాను" అన్నా

"జేయి గారి తమ్ముణ్ణి కాదయ్యా నేను. మేం చాలా దోస్తులం. బాంకులో పనిచేయడం లేదింకా. పది హేనో తారీఖునుంచి చేరాలి" అన్నాడు చంద్రం నవ్వుతూ. పల్లెటూళ్ళోకి కొత్తవాడొస్తే అక్కడ జనాని కలాగే ఉంటుంది సంబరం.

"పట్నంలో నేనూ ఉన్నానండి. హైద్రాబాద్‌లో వుండిన్నండి నేను. అడ మోహన్ రెడ్డి దొర లేరండీ, ఆరింటికాడ ఆరి పిల్లల్ని సూస్తుండమంటే ఇక అడే ఉండి పోయిన్నండి మూడు వర్సాలు. మా పిల్లల్ని సూస్కొంట, గింత ఊడనే తినుకుంట ఉండిపో అని కారటు యేసిన్రండి. ఎయ్యంగానే ఎల్లిన్నండి. ఇక ఆడనే పిల్లలకింత సూస్తూ ఉండిపోయిన్నండి"

"మోహనరెడ్డి ఎవరు?"

"అదేనండి. ఆయిన కమినిష్టు డసి సేస్తుంటరండి. సెంద్రారెడ్డి దొర కేశవరెడ్డి దొర, మరి మోహన్‌రెడ్డి దొర అన్నదమ్ములండి. పెద్దోర లిద్దరు కొలువులు సేస్తున్నారు. ఈ దొరే అక్కలో, పడి తిరిగి సెడి పోయిన్రండి. కమినిస్టు సెత్తరుకదండీ. ఇక ఊరంతా సిన్నా పెద్దా లేకుండ అప్పులు ఆసేసిన్రండి. ఊళ్ళకెళ్తె సంపేత్తరని, పట్నంలోనే ఉంటన్నరండి."

"హైద్రాబాద్‌లో ఎక్కడున్నారు?"

"ఐదరుగూడ లేదండి. ఆటుంటారండి. ఇక ఆడనే ఓ బాపనయ్య ఉండేవోడండి. ఓసారి నాకు బాగ కడుపులు నెప్పి లేసిందండి. ఇక సచ్చిపోతన్న దొరో అంటే ఆయన అన్నరండి. ఒరే సామికి మొక్కురా. నాకూ ఇలాగే అవ్వే సామికి దండం పెట్టిస్తా తిని. ఇగ సర్లె అని అప్పే కార్తీక పున్నం నాటికొచ్చి యాదగిర్ల తలంత ఇచ్చే నమకొన్నానండి. ఆరం రోజులు తిరగలేదండి. బాగయిం దండి" అన్నాడు అబ్బయ్య తన మొహాన అంత గడ్డం అలా పెరగడానికి సమాధానం చెప్పుకుంటున్నట్లు.

"జేయిసాట్ అడిగిన్రండి. ఈ గడ్డం, మీసం ఏంటని. మంత్రాలేసేవోడ్లా ఉన్నావేంటనిన్రండి" అని నవ్వాడు.

ఒకదానికీ మరోదానికీ సంబంధం లేకుండా అలా కబుర్లమీద కబుర్లు చెబుతూ పోతుంటే చంద్రం చాలా ఆసక్తిగా వింటున్నాడు అబ్బయ్య మాటలు. అబ్బయ్యను చూస్తుంటే చంద్రంలో అనేక భావాలు కలుగుతున్నాయి. ఎంతోకాలం తరవాత, బహుశః జీవితంలో మొదటిసారిగా తన విషయం వినే మనిషి కనిపించినట్లు, ఆకలితో ఉన్నవాడు అన్నంమీదపడ్డట్లు తన సొద వెళ్లబోసుకుంటున్నాడు అబ్బయ్య.

"తమని నూసిన ఎంటనే మోహన్ రెడ్డి దొర అనుకున్నానండి. తమలాగే ఉంటరండి ఆరుగూడ. మహ మంచి దొరలెండి. ఇదిగోరా, ఈ రూపాయి తీసుకో, ఇదుగో ఈ సీన్మకెళ్లిచూడు అని ఇచ్చేవోరండి."

"ఏం సినిమాలు చూశావేమిటి?"

"నూశానండి. రెండు సీన్మలకెళ్లి నూసిన్ను ఒక టండి — అదేంటందది తల్లిప్రేమటండి. మంకొక రెండోది పాపదోసవండి"

"పాపకోసం" అన్నాడు చంద్రం.

"అవునండి, పాపదోసవండి. కానండి — తల్లిప్రేమే బాగుంటదండి"

"ఏముందందులో" చంద్రం అడిగాడు ఏం చెబు తాడో నని.

"అదేనండి. అన్నగోరుంటడు కదండీ. అదినమ్మ గూడ ఉంటదండి. ఇక తమ్ముడులేడండి. ఆయన పెళ్లానికి పిలగాడు పుట్టి నచ్చిపోతడండి. అదినమ్మ పిలగాన్నినస్తడండి అన్నగోరు. పిలగానికి జబ్బుసేస్త దండీ . . . ఎందుకంటే మరి తమ్ముని అత్తగోరు సెడ్డది కదండీ. అన్నగోర్నీ తమ్ముణ్ణీ ఇడదీసేస్తదండి. ఇపుడు పిలగాడు ఉడుకుసేసి పడిపోతడండి. బతికేదీ లేందీ ఎరుకవదండి. దాంతో డాట్టరమ్మ అదినమ్మగారి రకతం తీసి ఎక్కిస్తదండి బుడ్డోనికి. పేనాలొస్త య్యండి. అపుడు డాట్టరమ్మ సెప్తందండీ! అసలు పిలగాడు అదినమ్మగోరికే పుట్టిండూ. తమ్ముని బార్యాకు పుట్టినోడు నచ్చిపోతే ఆమె తేగం సేసిందీ, తల్లిపేనం కనకనే గిలగిల్లాడిపోయిందీ, రకతం కూడ సరిపోనాది అని! అదినమ్మగారు పిలగానికోసం ఏడత్తంటే ఎట్టోం టోరికైనా కడుపు సెదిరిపోవాలండి మళ్ల" అబ్బయ్య అలా అమాయికంగా మాట్లాడుతుంటే చంద్రం మొహం మీద జాలి, ఆనందం, విషాదం అన్నీ కూడి సన్నని చిరునవ్వుగా తేలాయి.

"నీ కెన్నేళ్లుంటాయ్ అబ్బయ్యా?"

"ఎందుకండి? ఇరవై నిండి ఆరేళ్లయినాదండి మొన్న అమాసికి.

"అమావాశ్యనాడు పుట్టావా?" అన్నాడు చంద్రం యధాలాపంగా.

"అందుకే కదండీ, ఇటా బతికేదీ" అన్నాడు విచారంగా . . .

"అబ్బయ్యా . . . కూర ఏం చేస్తున్నావు ఈ పూట?"

"బంగాళ దుంప ముక్కలు ఉడకబెట్టిన్నుగదండీ. తొక్కులు తియ్యాల. ఆట్నేం సెయ్యాలో మీరు సెప్తారంట గదండీ, బేయూసాబ్ అన్నరు." అని వంటింట్లోకి వెళ్లాడు అబ్బయ్య.

అతని వెనకే చంద్రంకూడా వెళ్లాడు. తనుకూడా కూర్చుని అతనితోపాటు తొక్కలు తీస్తున్నాడు.

*మన సమాజంలో పేదవాళ్లుగా పుట్టినవారి జీవితాలు మరీ నికృష్టం చేస్తున్నది ధనవంతులు, చదువుకున్నవాళ్లే. వారి సహనం మితిమీరి, రక్తపాతం జరగక ముందే వారి దారిద్ర్య బంధాలను సమాజం తొలగించాలి. చేసే పనిని బట్టిగాక, వ్యక్తిలోని మానవతను గౌరవించడం నేర్చుకున్ననాడు సమాజం ఆరోగ్యవంతమవుతుంది.*

"అబ్బయ్యా . . ."

"ఏంటయ్యా!"

"మీదేం కులం?"

"మాదాండి. ముత్రాసి కులవండి!"

"ఏమిటి?"

"ముత్రాసి . . . ముత్రాసి కులమండి . . ."

"అంటే . . . అంటే మీరేం చేస్తారు" ఎలా అడగాలో అర్థంగాక తికమక పడ్డాడు చంద్రం.

"మేవాండి, అంటలుసేస్తమండి. అసలు మాది సాల ఇదైన కులం లెండి. పాండవు లుండేవోరు నూడండి! ఆళ్లకి మా కులం వోళ్లు అండిపెట్టే వోరండి. మున్నూరుకులాల్లోకి ముత్రాసికులం అన్నా రండి. గొప్పకులంలేండి మాది. ఎటొచ్చి డబ్బులేదండి. మావాళ్లొచ్చి ఒకప్పుడున్నోలే నండి. దుబారాసేసేసి ఇయ్యాల రేపు ఇలాగైపోయిన్రు. పాండవులు మేం అంటసేస్తేనే అనుమంసేసేవోరండి . . ."

"ఏంటన్నావ్?"

"మేం అంటసేస్తేనే ఆరు అనువం సేసేవో రన్నానండి."

"అనువం అంటే తినడమా? . . ."

"ఔనండి! అంతే! . . ."

చంద్రం కాసేపు ఆలోచనలోపడ్డాడు. ఆలోచనకు స్వస్తిచెప్పి.

"అబ్బయ్యా! నువ్వేమైనా చదువుకున్నావా?" అని అడిగాడు.

"లేద్దొర. నేను సదువుకోలేదండి."

"మీ తమ్ముడేం చేస్తాడు?"

"ఏయుసాబ్ కాడ న్యూనండి. నూటపది అస్తయ్ ఆనికి."

"మీ తమ్ముడు చదివాడా ఏమన్నా?"

"ఆ చదివాడండి" అన్నాడు అబ్బయ్య ధీమాగా.

"ఏం చదివాడు?"

"మరి . . . మూడో నాల్గో చదివిండండి . . . మాది మాచెర్లండి అసలు పుట్టింది. అడనే మా పొలం ఉంటది. అది యవసాం చేస్కుంటుండేటోళ్లం. వొరి పండద్దండి. మరి ఆరుపుట్లదాకా వస్తది. ఇప్పుడది అప్పుసెల్లించేందుకు ఇచ్చేసినామండి. మళ్ల మాకొచ్చే స్తది లెండి. మా ఊరు లేదాండి . . . ఇక్కడకో పదామడలుంటుందన్నట్లు . . . మరాక యవసాం సేస్తుండేటోళ్లంకదండి. పొలం అప్పుతీరేందు కిచ్చినా మాండి. . . అందుకని కొలువుల సేరాల్సొచ్చిందండి. మాతమ్మి ఇక్కడొచ్చి సేరిండండి. నేనేమో మోహన రెడ్డి దొరకాణ్ణించి, కేశవరెడ్డి దొరకాడ కొలువున్న కొంతకాలం. ఆ ఎనక ఆరికి తాబాదల అయిందండి. పట్నంకాణ్ణించి. . . నేనెమో మా తమ్మికి కారటు ఏసినానండి. 'నాకిక్కడ కొలువు తీరిపోయింది. ఆడే మన్న కొలువుంటే కారటు రాయి' అని. 'ఈణ్ణించి కారటు అచ్చిందండి. ఈడ రెండు కొలువులున్నయ్. జల్ది రమ్మ'ని. మరింక అచ్చినానండి. ఈడకొచ్చిగూడ నెలయిందండి. అణ్ణించి ఇట్ట బేయూసాబ్‌కు అండి పెట్టుడు. ఇంక గిన్నెలు గిట్ట దోముడు, బట్టలుతు కుడు — సేస్త ఈడనే ఉండిపోయిన్నండి" అని ఊరుకున్నాడు అబ్బయ్య.

సి. యస్. సి. మురళి

చంద్రం అడిగాడు "అబ్బయ్యా! నువ్వు వయ సులో ఉన్నావు కదా మరి ఇలాగ నీ వయసువాళ్లే చదువుకుని ఉద్యోగాలు చేస్తుంటే వాళ్లదగ్గిర పని చేస్తూ బ్రతుకుతుంటే నీకేం అనిపించదా?"

అబ్బయ్య ఓ క్షణం మాట్లాడలేదు. కాని గుబు రుగా పెరిగిన గడ్డం కూడా అతని ముఖంలో ప్రవే శించిన వైరాగ్యాన్ని కప్పలేకపోయింది.

"అదేంనండి. ఒక్కో ఏం ఏందిరా ఇది? ఇలాగయి పోనాం కుక్క బతుకు లెక్క అని పేనం బేజారయి పోద్దండి. ఉత్త [illegible] బ్రతుకనిపిస్తది. కాని ఏం సేస్తంలెండి. బగ[illegible]వు మనకిచ్చేదెంతో తిన్కనే టోళ్లమేగాని ఏడ్చి [illegible] ఫాయిదా వచ్చె!" అని బలవం తంగా నవ్వాడు.

"అబ్బయ్యా . . ."

వీధితలుపు తోసుకుంటూ లోపలికి వచ్చాడుసూర్యం.

"ఏరా చంద్రం. అలా పోయొద్దామా ఓసారి. మా జలాలుద్దీన్ని చూపిస్తాను. ఇక్కడున్న వాళ్లలో తురకతనయినా చాలా మంచివాడులే. అతనే కనక ఇక్కడ లేకపోతే మన ఎద్రసు కేరాఫ్ ఎల్లిగడ్డే అయేది. మాంచి సరదాగా మాట్లాడతాడు. గొప్ప కాలక్షేపంలే. ముసిలతను. సూపర్వైజరుగా పనిచేస్తున్నాడు" అన్నాడు.

జలాలుద్దీన్ ఏభై ఏళ్లు పైబడినవాడు. ఓ రెండు గంటలసేపు అక్కడ కూర్చున్నారు స్నేహితులిద్దరూ. అంతసేపట్లో జలాలుద్దీనే ఎక్కువసేపు మాట్లా డాడు. ఎన్నో గమ్మత్తయిన విషయాలు చెప్పాడు. చాలా ఆప్యాయంగా మాట్లాడాడు. ఓ గంట తరవాత "చాయ్ పీతే బాబ్?" అన్నాడు జలాలుద్దీన్.

"కాలాచాయ్ పీయేంగే" అన్నాడు సూర్యం.

"ముజే నహీ చాహియే. మాఫ్ కరనా" అన్నాడు చంద్రం.

"అరే బిచ్చం! దోకప్ కాలా చాయ్ లారే" అని కేకే శాడు సూపర్వైజరు.

ఓ పదినిమిషాలయింతరవాత రెండు కప్పుల నల్లని పానీయంతో వచ్చాడు బిచ్చం. బిచ్చం చిన్నవాడే. ఇరవై ఏళ్ల వయసుంటుంది. అతని కళ్లలో కూడా విశ్వాసపూరితమైన అదేచూపు. కుక్కచూపు. చంద్రాన్ని చూసి నమ్రతతో నమస్కారం చేశాడు.

"క్యా చాయ్ బనాకే లాయేరే . . . అరే పీటు — బతిసింది బాగా . . . మాకే — [illegible]. చాయ్

చేస్తాన్ ఇంత సల్లగా . . . సక్కెర ఎయ్యాల్" అంటూ అరిచాడు సూపర్వైజరు. వినయంగా నవ్వి మాటాడ కుండా కప్పులు లోపలకు తీసుకువెళ్లిపోయాడు బిచ్చం.

అక్కడ మరో రెండు రోజులున్నాడు చంద్రం. ఆ రెండు రోజుల్లో అతను చాలా చూశాడు. ఒక్కొక్క ఓవర్సీరు దగ్గిర ఒక్కో ప్యూను, ఎ. ఇ దగ్గిర ముగ్గురు ప్యూన్లు, సూపర్వయిజర్ల దగ్గిర ప్యూన్లు . . . వాళ్ల ఇంట్లో గిన్నెలు తోముతూ బట్టలుతుకుతూ, వాళ్ల పిల్లల్ని బస్సులు దూరాలకు తీసుకువెళుతూ జీవితం గడిపేస్తున్నారు. వాళ్లలో వయస్సులో ఉన్నవాళ్లు, తల నెరిసిన ముసిలివాళ్లు కూడా ఉన్నారు. పొగరు బోతులు, మరీ వినయంగా ఉండేవాళ్లు కూడా కనపడ్డారు. అందరివీ ఒకేరకం బ్రతుకులు. తమ కంటే పెద్దవాళ్లకు తమ వయసు వాళ్లకూ, తమ కంటే చిన్నవాళ్లకు జీవితం సుఖంగా సాగేట్టుచెయ్యడం అదీ వాళ్ల జీవితంలో మొదటి అక్షరం, చివరి అక్షరం.

నాలుగవ రోజు పొద్దున్నే వెళ్లిపోదామని నిర్ణయించుకున్నాడు చంద్రం.

"అబ్బయ్యా, ఈ చొక్కా నీకు సరిపోతుందా?" అన్నాడు తన చొక్కా ఒకటి చూపించి. వినయంగా, కృతజ్ఞతతో నవ్వాడు అబ్బయ్య.

"నీకు మతిపోయిందేమిట్రా? అంత కొత్తది వాడి కెందు కివ్వడం?" అని వారించబోయాడు సూర్యం నెమ్మదిగా.

"లేదురా. అది నేను తొడుక్కోవటం లేదు" అని ఊరుకున్నాడు చంద్రం.

"నీకు అ...పేట దారితెలుసా?"

"తెలుసండి."

"పొద్దున్న నాలుగు గంటలకొచ్చి లేపుతావా? బస్సుకు పోవాలి"

"అలాగేనండి."

ఆరుగంటల బస్సుకి బయలుదేరాడు చంద్రం. సూర్యం కూడా తోడు వచ్చాడు. ముందుగా సూట్ కేసు పట్టుకుని అబ్బయ్య నడుస్తున్నాడు. "నువ్వొద్దు" అంటే వినలేదు. "ఈ పెట్టె ఎవరు తెస్తారండీ" అని నవ్వాడు.

బస్సు వచ్చేలోపల అక్కడ రావిచెట్టుకింద రచ్చబండ ఉంటే కూర్చున్నారు. ఆ ప్రక్కనే చిన్న పాకఉంది. అదొక హోటలు.

"అబ్బయ్యా! నువ్వు చాయ్ తాగుతావా?" అనడి గాడు చంద్రం.

అదే చూపు మళ్లీ. విశ్వాసం, కృతజ్ఞత.

"నువ్వు తాగవురా" అన్నాడు సూర్యం. అక్కడ అశుభ్రంగా ఉన్న ఆ టీ తాగాలనిపించలేదు చంద్రానికి.

"రెండు టీ చెప్పు అబ్బయ్యా" అని, "పోనీ పాలు తాగరా" అన్నాడు మళ్లీ చంద్రంతో.

"వద్దురా."

అబ్బయ్య పాకలోకి వెళ్లివచ్చాడు. ఒక టీగ్లాసుతో. "పాలున్నయ్ సార్. మంచి గుంటయ్" అన్నాడు ప్రాధేయపడుతున్నట్లు. అప్పుడు వాడికంట్లో ఆ అభిమానం, మాటలో ఆప్యాయత, గౌరవం చూసి ఇబ్బందిగా అనిపించింది చంద్రానికి. అబ్బయ్య లాంటి వాళ్లు అటువంటి స్థితిలో ఉండడానికి తనే కారణం అన్నట్లు అనిపించింది. "వద్దు" అన్నాడు ముక్తసరిగా.

"హైదరాబాద్‌లో తవారి ఎడ్రేసు ఏంటండి. మా తమ్ముడు అడగిమన్నడండి. ఎపుడైనా ఎల్తే సూడ చున్నాడండి."

ఎడ్రస్ చెప్పాడు చంద్రం. కొంతసేపు నిశ్శబ్దం.

బస్సు వచ్చింది దుమ్ములేపుకుంటూ. బస్సెక్కి సీటులో కూలబడ్డాడు చంద్రం.

"మరెప్పుడొత్తారండి మా ఊరు" అడిగాడు అబ్బయ్య చేతులు జోడిస్తూ.

"మళ్లా వాడెందుకొస్తాడు యీ అడివిలోకి. ఉద్యోగపూరెళ్లిపోడూ?" అన్నాడు సూర్యం అబ్బయ్య అమాయికత్వానికి నవ్వుతూ.

విచారంగా చూశాడు అబ్బయ్య.

"పిలువున్నప్పుడొస్తాను" అన్నాడు చంద్రం వీలు కుదిరితే బాగుండుననుకుంటూ.

> ### స్వర్గం
>
> నేను స్వర్గాన్ని చేరుకునే ముందే నాలో స్వర్గం చోటు చేసుకోవాలి.
>
> —స్టాన్‌ఫర్డ్
>
> • • •
>
> స్వర్గం నివారించలేని విషాదం భూమిలోలేదు.
>
> —థామస్ మూర్
>
> • • •
>
> ### నరకం
>
> సుగుణాలకు స్వర్గం అంటూ ఒకటి ఉంటే నేరాలకు నరకమంటూ ఒకటి ఉండితీరాలి.
>
> —కాజిన్
>
> • • •
>
> ### ఆతురత
>
> మానవుని మేధస్సులో మనం గుర్తించగల మొదటి చిన్న సంచలనం-ఆతురత.
>
> —బర్క్

అబ్బయ్య నవ్వుతూ మళ్లీ చేతులు జోడించాడు.

ఇరవై మూడేళ్ల చంద్రం. ఇరవై ఆరేళ్ల అబ్బయ్య దండం కింద సిగ్గుతో నగమయ్యాడు.

దుమ్మురేపుకుంటూ బస్సు కదిలిపోయింది. . .

"కుక్కలకే మాటవస్తే భూమిమీద బ్రతికేం దుకు మనిషి కెంత హక్కుందో తమకీ అంత హక్కూ ఉందని చెబుతాయేమో! మనదేశంలో కొంతమంది మనుషులు వాటికంటే హీనంగా బ్రతుకుతున్నారు. సమాజంలో వాళ్ల బలహీనతని దౌర్జన్యంతో ఎక్స్ ప్లాయిట్ చేస్తున్నారు ధనవంతులు, చదువుకున్నవాళ్లు. అలా జరుగుతూందని అర్థంచేసుకుండకూడా చేతకాని పరిస్థితిలో ఉన్నారు ఈ దౌర్భాగ్యులు!

లేకపోతే మరో మనిషి తనకో రూపాయో అర్ధో మెహర్బానీగా ఇవ్వాలనీ, అతనో చొక్కాఇస్తే తొడుక్కో వాలనీ అనుకోడం మనిషి ఆత్మగౌరవానికి ఎంత దౌర్భాగ్యస్థితో ఆలోచించు. ఒకరి నీడలో బ్రతకాలనే ఆలోచన వీళ్ల రక్తంలో అంతగా ఇంకిపోయింది.

ఇన్ని రాజకీయ పార్టీలున్నాయి. ఇంతమంది రాజ కీయవేత్తలున్నారు. ఎంతో డబ్బు ఖర్చవుతూంది. అయినా ఈ కుక్క గొడుగులు పుడుతున్నాయి. పుట్టిన సంగతి తెలీకుండా చచ్చిపోతున్నాయి. ఈ దౌర్భాగ్యస్థితికి కారణం వీళ్లకు అక్షరం ముక్క తెలీక పోవడం కదూ? వీళ్ల బ్రతికే వాతావరణం నాగరికతకు దూరమై పోవడమేకదూ? నువ్వు చదువుకుని, నువ్వు చేసేది ఎల్‌డిసి ఉద్యోగమే అయినా నీకో పాతచొక్కా ఇచ్చేందుకు ఎవడైనా సాహసిస్తాడా? ఇవ్వాలని నువ్వెదురు చూడవు? వీళ్లుమాత్రం అలాకాదు. ఓ అర్ధో పావలో ఇచ్చిన వాణ్ణి పదికాలాలుండమని దీవిస్తారు, ఓ ముద్ద అన్నం వేసిన వాడి దగ్గిరికి కుక్కతోకాడించు కుంటూ వెళ్లినట్లు. . .

కానీ నాకు ఆశలేకపోలేదు, వీళ్లలో ఇప్పుడు కాకపోతే మరో పదేళ్లకైనా జ్ఞానం కలుగుతుందని! అప్పుడు తమ ఆత్మనీ, జీవితాన్నీ పట్టి బంధిస్తున్న ఈ దౌర్భాగ్యాన్ని ఎదిరిస్తారని! అది హఠాత్తుగా వచ్చిందంటే రక్తపాతం జరగవచ్చుకూడాను. అలా కాక సమాజమే వారికి బంధనాలనుండి విముక్తి చెయ్యాలని నా ఆశ...

మనిషి ఏ వృత్తిచేసినా ఫరవాలేదు. . . చదువుకున్నా ప్యూన్‌పని చెయ్యవచ్చు. కాని తనకున్న గౌరవం తను తెలుసుకోవాలి. ఎవరి చేతినీళ్లు తాగకూడదని అర్థం చేసుకోవాల. మనిషికీ, కుక్కకీ అక్కడే తేడా.

అలా జరగాలంటే చదువుకోవాలి. వీళ్లందరూ సంస్కారం కలిగించే సరైన చదువు చదవాలి. అప్పుడే వీళ్లకు విముక్తి . . . అప్పుడే మనం తలెత్తుకోవచ్చు కూడాను. . ." అంటూ ఉత్తరం వ్రాశాడు చంద్రం తన స్నేహితుడికి. సూర్యం దగ్గిరనించి ఉత్తరం వచ్చింది చంద్రానికి. . .

"అబ్బయ్య నిన్ను తెగ తలుచుకుంటున్నాడు. నీ తత్త్వం వాడికి చాలా వింతగా అనిపించింది. 'ఆ దొరబలే మనిషండి. పని చేయించుకోవాలంటే ముక్కలిగగ దన్ని సేయిస్తరు పాలమంది. ఆ దొర సేసినంటే సొక్కిపోతురు. ఇదంతా మా నొసటిలో ఉందేటండి. బగమంతుడు మా మొగాన ఇంతే రాసిపెట్టిండు. పని సేయించుకుని పైసలు ఇయ్యటంసెప్పాలి' అన్నాడోసారి నాతోటి.

. . . వాడి కొడుక్కి చదవు చెప్పిస్తాట్ట. అక్షరాభ్యాసం చేయించమని నా ప్రాణం తీస్తున్నాడు. . . ఎల్లుండి చేద్దామనుకుంటున్నాను. . ."

కుర్చీలో కూర్చుని కళ్లు మూసుకున్నాడు చంద్రం. — ఎవరో యువకుడు అబ్బయ్యలాగే ఉన్నాడు, నీటుగా బట్టలు కట్టుకుని పోతున్నాడు. పక్కనే ఓ ముసలి మనిషి — అబ్బయ్యలాగే ఉన్నాడు, పెద్దనగెట్టం రాసుకుంటూ నడుస్తున్నాడు. వాళ్లిద్దరి వెనక ఓ కుక్క నడుస్తూంది నేల వాసన చూసుకుంటూ.

'మనిషి — నువ్వు మనిషివి!' అనుకున్నాడు చంద్రం. ★